4 నుంచి అంతర్వేదిలో కల్యాణోత్సవాలు

యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సమీక్ష

7లో

రామచంద్రపురం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్



ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

విశ్వవిఖ్యాత నటసార్వభౌమగా సినిమా రంగంలోను, ప్రజా సంక్షేమానికి బాటలు వేసిన మహనీయుడిగా రాజకీయ రంగంలోను గొప్పగా రాణించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని పలువురు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు..

వార్తలు..8లో

డీఆర్వోగా రాజకుమారి



అమలాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారిగా బీఎల్ఎన్ రాజకుమారి శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి డీఆర్వోగా వ్యవహరించిన అమలాపురం ఆర్డీవో కె.మాధవి నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న రాజకుమారిని బదిలీపై జిల్లా రెవెన్యూ అధికారిగా నియమించారు. కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

కొత్తపేట డీఎస్పీగా సుంకర మురళీమోహన్



కొత్తపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డీఎస్పీగా సుంకర మురళీమోహన్‌ను నియమించారు. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు రానున్నారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న గోవిందరావు విశాఖపట్నం మెరైన్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

22 నుంచి కోనసీమ క్రీడోత్సవం

డీఈవో షేక్ సలీంబాషా



క్రీడా ప్రతినిధులతో డీఈవో సలీంబాషా

అమలాపురం టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 22, 23 తేదీల్లో కోనసీమ క్రీడోత్సవం నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్ల జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా తెలిపారు. కోనసీమ క్రీడోత్సవం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో గోదావరి భవన్‌లో శనివారం ఆయన సమీక్షించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో ఏ జిల్లాలోను లేనివిధంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపే విధంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. 22న కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఈ పోటీలను ప్రారంభిస్తారన్నారు. 22 మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఆయన వెంట జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి పీఎస్ సురేష్‌కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అడబాల విజయ్‌శ్రీనివాస్, డీఎస్డీవో జీవీఎస్ సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయుడు గణేష్, తోట రవి, ప్రసాద్, ఏవీ సత్యనారాయణ, ఉండ్రు ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యారెక్టర్ నటుడిగా గుర్తింపు పొందాలనుంది

జబర్దస్త్ ఫేం అశోక్



మామిడికుదురు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి):మంచి క్యారెక్టర్ నటుడిగా గుర్తింపు పొందాలని ఉందని జబర్దస్త్ నటుడు అశోక్ అన్నారు. శనివారం ఆయన కుటుంబ సమేతంగా బాలబాలాజీని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జబర్దస్త్‌లో ఇప్పటి వరకు 150కు పైగా ఎపిసోడ్స్ చేశానన్నారు. పది సినిమాల్లో వివిధ రకాల పాత్రల్లో నటించానని, ఇటీవల విడుదలైన ఆయ్ సినిమాలో పాత్ర మంచి పేరు తీసుకువచ్చిందన్నారు. చిరంజీవి కుమార్తె నిర్మిస్తున్న వెబ్‌సిరీస్‌తో, సమంత్‌ప్రభాస్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్నట్లు చెప్పారు.

మంచి రోజులొస్తున్నాయి..

పేదవాడికి సొంతింటి కల సాకారం చేసేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలకు వైసీపీ ప్రభుత్వంలో పట్టిన గ్రహణం ఎట్టకేలకు వీడనుంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో లబ్ధిదారులకు ఒక్క ఇంటిని కూడా పంపిణీ చేయలేదు. కాలనీల్లో మౌలిక వసతులను కూడా కల్పించలేదు. ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు చొరవతో జూన్ 12 నాటికి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.. బ్యాంకులు లబ్ధిదారులకు రుణాలు ఇవ్వటంతో పాటు బ్యాంకు రుణాల చెల్లింపులు, మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో లబ్ధిదారుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోంది..



మండపేట(ఆంధ్రజ్యోతి):

- జూన్12నాటికి టిడ్కో గృహాల పంపిణీకి రంగం సిద్ధం
- సీఎం చంద్రబాబు చొరవతో నిర్ణయం
- జిల్లా వ్యాప్తంగా టిడ్కో నిర్మాణదారులకు రూ 27.5 కోట్లమేర బకాయిలు
- అపార్ట్‌మెంట్‌లలో త్వరలో మౌలిక వసతుల పనులు చేపడతాం.
- టిడ్కో అధికారుల వెల్లడి..

వైసీపీ ప్రభుత్వంలో రాజ్యమేలిన నిర్లక్ష్యం..

గత వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల సముదాయానికి రివర్స్ టెండరింగ్ విధానంతో పెద్ద తంట తెచ్చిపెట్టింది. తెచ్చిన అప్పులను వేరే అవసరాలకు దారి మళ్లించటంతో రుణాలివ్వడానికి హడ్కోతో పాటు వాణిజ్య బ్యాంకులు ముందుకు రాలేదు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణాలిచ్చేందుకు హడ్కో సానుకూలత వ్యక్తం చేసి ముందుకు వచ్చింది. దీంతో టిడ్కో ఇళ్లకు మంచి రోజులు రానున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో టిడ్కో గృహ లబ్ధిదారులుకు సంబంధించి 9008 మంది ఇప్పుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బకాయిల చెల్లింపులో మొండి వైఖరి

జిల్లా వ్యాప్తంగా ఉన్న టిడ్కో గృహాలు నిర్మించిన సంస్థలకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపులో కూడా వైసీపీ ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించి బిల్లులు చెల్లించలేదు. దాదాపుగా జిల్లా వ్యాప్తంగా రూ 27.5 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని టిడ్కో ఈఈ వెంకట్రావు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఆయా సంస్థలకు రూపాయి కూడా చెల్లించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావటంతో సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయటంతో పాటు మధ్యలో నిలిచిపోయిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేసే పనులు చేపట్టనుంది..

గాలికొదిలేశారు..

2017లో చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణానికి సంబంధించి 2019 నాటికి ఫేజ్ 1 పూర్తయింది. అప్పటిలో ఎన్నికల ముందు లబ్ధిదారులకు అందించగా నేటికీ కాలనీల్లో వైసీపీ ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదు. కేవలం ఇళ్లకు రంగులు మాత్రం మార్చిందే తప్ప లబ్ధిదారుడికు మాత్రం ఎటువంటి మేలు చేయలేదు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి పురోగతి లేదు. ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు కల్పించి వచ్చే ఏడాది జూన్ 12 నాటికి లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని నిర్ణయించింది. దీంతో అపార్ట్‌మెంట్‌లలో అవసరమైన మౌలిక వసతుల కల్పన లబ్ధిదారులకు బ్యాంకు రుణాల మంజూరు కూడా వేగం పుంజుకోనుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా కేంద్రం అమలాపురం సమీపంలో బోడసకుర్రు వద్ద ఫేజ్ 1లో నిర్మించిన 1632 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే రామచంద్రపురం మున్సిపాల్టీలో ఫేజ్ 1లో 1088 గృహాలు పూర్తయ్యాయి. ఫేజ్ 3లో 960 గృహాలు వివిధ దశల్లో ఉండగా మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఇక మండపేట మున్సిపాల్టీలో ఫేజ్ 1లో 4064 గృహాలు పూర్తవగా కేవలం 2400 మందికి మాత్రమే ఇళ్లను అందించారు. ఇక మిగిలిన ఇళ్లకు సంబంధించి 1666 మందికి ఇళ్లను ఇవ్వాల్సి ఉంది. ఇక మిగిలిన ఫేజ్ 1కు సంబంధించి 2064 ఇళ్ల నిర్మాణం పూర్తవగా మౌలిక వసతులు కల్పించలేదు. ఇక్కడ ఫేజ్ 2లో లబ్ధిదారులకు సంబంధించి ఎటువంటి పంపిణీ జరగలేదు. 2017లో చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణం వైసీపీ ప్రభుత్వంలో మధ్యలోనే నిలిచిపోవటంతో పాటు కేవలం రంగులు మార్చి ఇళ్లను గాలికి వదిలేసింది. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తిరిగి ఇళ్ల పనులు పునఃప్రారంభించి వచ్చే ఏడాది జూన్12 నాటికి లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

చెత్త రీసైక్లింగ్‌కు భూసేకరణ చేపట్టాలి

కలెక్టర్ మహేష్‌కుమార్



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్

అమలాపురం టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణ పరిసర గ్రామాల్లోని ఘన, ద్రవ పదార్థాల వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి రీసైక్లింగ్ చేసేందుకు వీలుగా అవసరమైన భూ సేకరణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం 29వ వార్డులో ఈదరపల్లి బైపాస్ రోడ్డులోని డంపింగ్ యార్డును అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వ్యర్థాలను విభజిస్తూ రీసైక్లింగ్‌కు చర్యలు చేపట్టాలన్నారు. చెత్తా చెదారాలను తగలబెడితే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని అటువంటి పనులు చేయవద్దని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. పట్టణానికే పరిమితం కాకుండా పరిసర గ్రామాల నుంచి వచ్చే వ్యర్థాలను కూడా స్థానికంగా డంపింగ్ చేసి రీసైక్లింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీఆర్‌ఆర్ రాజు, తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంతా చెత్తమయం



బండారులంకలో ఏజీ రోడ్డును ఆనుకుని డంపింగ్ యార్డును తలపిస్తున్న చెత్తకుప్పలు

డంపింగ్ యార్డును తలపిస్తున్న వీధులు

'స్వచ్ఛాంధ్ర' వేళ దారుణ పరిసరాలు

అమలాపురం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ కార్యక్రమం పలు గ్రామాల్లో తొలి శనివారమే ప్రారంభం కాలేదు. స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామాల్లోని చెత్తకుప్పలను గుర్తించి వాటన్నింటినీ డంపింగ్ యార్డులకు తరలించాలని ఆదేశించారు. అయితే పలు గ్రామాల్లో డంపింగ్ యార్డులు లేనేలేవు. మరికొన్ని గ్రామాల్లో ఉండి కూడా వినియోగించుకోలేని రాజకీయ కారణాలతో ఎక్కడికక్కడ చెత్తకుప్పలు రోడ్డు పొడవునా పేరుకుపోయాయి. బండారులంక ఏజీ రోడ్డులో దారి పొడవునా ఎక్కడపడితే అక్కడ డంపింగ్ యార్డులను తలపించే రీతిలో చెత్తకుప్పలు పెరిగిపోయి కంపు కొడుతున్నాయి. దానికితోడు పెరిగిపోతున్న చెత్తను తగ్గించుకునేందుకు ఎక్కడికక్కడే మంటలేసి తగల బెట్టేస్తున్నారు. దీంతో పర్యావరణ కాలుష్యంతో ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

చిత్రకళా బ్రహ్మోత్సవం

- నేడు అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి
- 500 విభిన్న చిత్రాల ప్రదర్శన



కొలువుదీరిన దేవతామూర్తుల చిత్రాలు











అమలాపురం టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఒక చిత్రం ఎన్నో మాటలు పలికిస్తుంది.. మరొక చిత్రం అంతరంగాన్ని తట్టిలేపుతుంది.. ఇంకో చిత్రం సమాజాన్ని చైతన్యంవైపు అడుగులు వేయిస్తుంది. అందుకే చతుష్షష్టి కళల్లో చిత్రకళకు అంతటి ప్రత్యేక స్థానం ఉంది. మనసున మెదిలిన భావాన్ని చిత్రకారుడు సప్త వర్ణ సమ్మిళితమైన రంగుల్లో కుంచెను ముంచి కాన్వాసులపైకి ఎక్కించేందుకు నిద్రలేని రాత్రులెన్నో గడుపుతాడు. చిత్రకారుని కుంచెలో హిమగిరి సొగసులే కాదు.. మగువల అంతరంగాలు ఒదిగి పోవాల్సిందే. ఊహల ప్రపంచం నుంచి వాస్తవికత వైపు అడుగులు వేయించే మహత్తర శక్తి చిత్రకారుల కుంచెలకు ఉంది. అటువంటి వందలాది మంది చిత్రకారులు తమ కుంచెలను సప్తవర్ణ శోభితమైన ఊహల్లో ముంచి కాన్వాసులపై నర్తించిన చిత్రాలు అన్నీ ఒకే వేదికపై ఒకేచోట కనువిందు చేయడం అసాధారణం. కోనసీమ చిత్రకళాపరిషత్ ఆధ్వర్యంలో 35వ వార్షికోత్సవ వేడుకలను చిత్రకళా బ్రహ్మోత్సవం పేరిట నిర్వహించడం మరో విశేషం. ఆదివారం జరిగే అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనకు అమలాపురం సత్యసాయి కల్యాణ మండపం వేదికవుతోంది.

చిత్రకళోత్సవం

కోనసీమ చిత్రకళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురం శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు వ్యవస్థాపక కార్యదర్శి కొరసాల సీతారామస్వామి తెలిపారు. ఇప్పటికే 34, 35వ చిత్రకళా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసేందుకు వేదికను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. 150 మంది విజేతలకు ఈ వేదికపై బహుమతులు అందజేయనున్నారు. రాజకీయ, అధికార ప్రముఖులు హాజరవుతారు. ప్రత్యేకంగా చిత్రకళా బ్రహ్మోత్సవం పేరిట ప్రముఖ చిత్రకారులు గీసిన 500 చిత్రాలను ఆదివారం ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నట్టు ఆయన తెలిపారు.







కాన్వాసుపై కనిపించే చిత్రాన్ని చూసి ఆ బొమ్మ ఎవరి కుంచె నుంచి జాలువారిందో తెలుసుకునే స్థాయికి ఎదిగిన చిత్రకారులు ఎందరో ఉన్నారు. అటువంటి కోవకు చెందినవారిలో బాపు, వడ్డాది పాపయ్య వంటివారు ముందు వరుసలోనే ఉంటారు. ఎవరి శైలి వారిదే. మనసులో మెదిలిన భావాలు ఏవైనా వారి చిత్రకళా శైలి మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది. అటువంటి వారిని అనుసరించినవారు.. అనుసరిస్తున్నవారు ఎందరో ఉన్నారు. బాపుచిత్రాలను చూసి రామాయణ, మహాభారత గాథలను చెప్పగలిగే శక్తి విద్యార్థులకు కూడా ఉన్నదంటే ఆశ్చర్యమేమరి. అటువంటి మహనీయుల కుంచెల నుంచి జాలువారిన చిత్రాలతో పాటు దైవ భక్తిని ప్రధానంగా చేసుకుని నీలి వెంకటరమణ గీసిన చిత్రాలు, డిజిటల్ రవి కెమెరాలో బంధించిన చిత్రాలను అంతర్జాతీయ చిత్రకళా బ్రహ్మోత్సవంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

భలే..భలే బొన్సాయ్

సుమనోహరం..చిట్టి చెట్ల వనం

కాకినాడ జన్మభూమి పార్కులో బొన్సాయ్ గార్డెన్
చిట్టి కుండీల్లోనే వృక్షాల పెంపకం


అక్కడకు వెళ్తే స్వచ్ఛమైన వాతావరణం స్వాగతం పలుకుతుంది. పచ్చని మొక్కలు ఆహ్వానం పలుకుతాయి. అవేమీ భారీగా ఉండవండి.. చిన్నచిన్నగానే ఉంటాయి. మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాయి. అటువంటి ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన ప్రాంతంగా.. అరుదైన బొన్సాయ్ మొక్కలకు నిలయంగా మారింది కాకినాడ జన్మభూమి పార్కు.. ఇక్కడి బొన్సాయ్ గార్డెన్‌కు వెళ్తే మనసు ఒక్కసారిగా తేలికపడుతుంది. ఆ చిన్నచిన్న మొక్కలను చూస్తేనే చాలు ఎంతో ముచ్చట గొలుపుతుంది. కాకినాడ నగరపాలక సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఈ బొన్సాయ్ గార్డెన్ గురించి తెలుసుకుందాం..

బొన్సాయ్ అంటే..

బొన్సాయ్ అంటే జపనీస్ భాషలో చిన్నకుండీలో పెరిగిన చెట్టు అని అర్థం. పూర్తిగా పెరిగిన వృక్షాల్లాగే అచ్చుగుద్దినట్లు చిన్న పరిమాణంలో ఉంటాయి. పరిసరాలకు అదనపు అందం తెచ్చిపెట్టే ఈ బొన్సాయ్‌లు ఎవరి దృష్టినైనా ఇట్టే ఆకర్షిస్తాయి. బొన్సాయ్‌లు పెద్ద చెట్టు లక్షణాలే పూర్తిస్థాయిలో కలిగి ఉంటాయి.

120 మొక్కలతో..

కాకినాడలోని జన్మభూమి పార్కులో వివిధ రకాల జాతులకు చెందిన 100 నుంచి 120 మొక్కలను అందంగా అలంకరించారు. 2018లో రూ.40లక్షల నిధులతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ మొక్కలను హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి ఇక్కడ పెంచుతున్నారు. ఈ వృక్షాలను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.







సంరక్షణిలా..

ఆంధ్రజ్యోతి/కార్పొరేషన్(కాకినాడ): కాకినాడ నగరపాలక సంస్థ సహకారంతో జన్మభూమి పార్కులో బోన్సాయ్ మొక్కల సంరక్షణకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేసవికాలంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో స్ప్రింకర్ల ద్వారా మొక్కలకు వాటరింగ్ చేస్తారు. మిగిలినకాలంలో రోజుకు ఒకసారి మాత్రమే మొక్కలకు పడతారు. ఎండ ఎక్కువగా తగలకుండా మొక్కలు చుట్టూ గ్రీన్‌మేట్ అమర్చారు. బయట వాతావరణ పరిస్థితులు కంటే బోన్సాయ్ మొక్కలకు వాతావరణ పరిస్థితులను కొంచెం చల్లగా ఉండాలి. తెగుళ్లు రాకుండా శీతాకాలంలో వేపనూనె కలిపిన కెమికల్స్ స్ప్రే చేస్తారు. మిగిలిన రోజుల్లో న్యూట్రిషనల్ స్ప్రే చేస్తారు. 1:1:1 రేషియోలో మట్టి, వర్మికంపోస్టు, కొబ్బరి పీచు వేస్తుంటారు. తద్వారా మొక్కలు నీరు తీసుకోవడంలో సమతుల్యత ఉంటుంది. బోన్సాయ్ మొక్కల నిర్వహణ చాలా జాగ్రత్తగా చూసుకోకపోతే మొక్కలు చనిపోయే అవకాశం ఉంటుంది. అందువల్ల వీటి నిర్వహణపట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పైకి ఎగిరిపోతూ..



కాకినాడ జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి పక్కన దమ్ము పొలాల్లో కనువిందు చేస్తున్న కొంగలు

గాల్లో తేలిపోతూ..



ఎగిరిపోతే...!

ఫొటోలు: ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్/కాకినాడ

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వరినాట్లు, దమ్ములు జోరుగా సాగుతున్నాయి. పొలాల్లో వరి నాట్లు వేసేందుకు ట్రాక్టర్లతో రైతులు దమ్ములు ముమ్మరంగా సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పొలాల్లోకి వస్తున్న కొంగలు కనువిందు చేస్తున్నాయి. దమ్ము చేలను చుట్టుముడుతూ.. పైకి ఎగురుతూ.. గాల్లో తేలుతూ.. వీనుల విందు చేస్తున్నాయి. పొలాల్లో వాటికి దొరికే ఆహారం కోసం వచ్చే ఈ కొంగలు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. ఇంకెందుకు ఆలస్యం మీరు మీదగ్గర్లో ఉండే దమ్ము పొలాల్లో వెళ్లి చూస్తే ఇలాంటి కొంగలు ఎగురుతూ.. కనిపిస్తాయి.. వెళ్లి చూసేయండి మరి..!

పొలాన్ని చుట్టుముడుతూ..



కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని పొలాల్లో ట్రాక్టర్లు దమ్ము చేస్తుండగా పురుగులు తింటున్న కొంగలు

భక్తజన సంద్రం వాడపల్లి

స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.39.57లక్షలు



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి



వాడపల్లి వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలబోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.39.57 లక్షలు లభించినట్టు ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

అప్పనపల్లి ఆలయంలో..

మామిడికుదురు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం శనివారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచి భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో కొత్త, పాత ఆలయాలు కిక్కిరిసిపోయాయి. తలనీలాలు సమర్పించే భక్తులతో కల్యాణకట్ట కిటకిటలాడింది. శనివారం పురస్కరించుకుని అర్చకులు వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం గోవింద నామస్మరణతో మార్మోగింది. శనివారం ఒక్కరోజు రికార్డు స్థాయిలో 9200 మంది భక్తులు దర్శించుకుని దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకంలో 5200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని వివిధ ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.4,88,506 ఆదాయంగా సమకూరిందని సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏసీ, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



అప్పనపల్లి బాలబాలాజీని దర్శించుకుంటున్న భక్తులు



తిరుపతి శృంగారవల్లభస్వామి

శృంగారవల్లభస్వామికి భక్తుల రద్దీ

పెద్దాపురం, .జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి వారిని భక్తులు శనివారం దర్శించు కున్నా రు. తెల్లవారుజామునుంచే భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. ప్రత్యేక దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2,00,920, అన్నదాన విరాళాలు రూ.87,090 ఆదాయం, కేశఖండన ద్వారా రూ.5,800, తులాభారం, కానుకలు ద్వారా రూ.950, వెరసి రూ. 2,94,760 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు పులిహోర, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. సుమారు ఆరువేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్రాహ్మణ క్రికెట్ పోటీలు ప్రారంభం

పోటీలో తలపడుతున్న 20 జట్లు

అమలాపురం రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అక్షింతలు పట్టుకునే చేతులతో క్రికెట్ బ్యాట్‌లు, బాల్స్ పట్టుకున్నారు. కూర్చొని కల్యాణ క్రతువులు నిర్వహించే పురోహిత బ్రాహ్మణులు గ్రౌండ్‌లో పరుగులు తీశారు. అమలాపురం కిమ్స్ వైద్యకళాశాల క్రీడా ప్రాంగణంలో కోనసీమ బ్రాహ్మణ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో రెండోసారి రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. పంచకట్టుతో వచ్చిన బ్రాహ్మణ పురోహితులకు ఉపద్రష్ట కృష్ణమూర్తి పేరిట క్రీడా దుస్తులను అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి అందజేశారు. క్రీడా ట్రోఫీలను ఆవిష్కరించి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను టాస్‌వేసి ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. పురోహితులకు ఆట విడుపుగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. క్రికెట్ క్లబ్ ప్రతినిధులు ఉపద్రష్ట విజయాదిత్య, పెద్దింటి అక్షయ్, కర్రా బాబి, ఉపద్రష్ట నాగార్జున, ఆకొండి పవన్, మహేంద్రాదిత్య, గండికోట సాయిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. తొలిరోజు విజయవాడ-అన్నవరం జట్లు తలపడగా అన్నవరం జట్టు విజేతగా నిలిచింది. కాకినాడ రుద్రాస్-రాజమహేంద్రవరం జట్లు తలపడగా కాకినాడ రుద్రాస్ విజేతగా నిలిచింది. కాకినాడ-2 శరవణభవ జట్టు నర్సీపట్నం జట్టుతో తలపడగా నర్సీపట్నం జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 20 జట్లు వచ్చినట్టు ఉపద్రష్ట నాగాదిత్య, అనప్పిండి నర్సింహమూర్తి తెలిపారు. ఖమ్మం, మోపిదేవి, గుంటూరు, వైజాగ్, భీమవరం, నందిగామ, తాడేపల్లిగూడెం తదితర జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని వివరించారు. ప్రారంభోత్సవ కిమ్స్ రఘు, నేతాజీ, కడియాల శ్రీను పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత పరిషత్ క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్‌వేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



విజయదుర్గా పీఠంలో వేంకటేశ్వరస్వామి కల్యాణంను తిలకిస్తున్న పీఠాధిపతి గాడ్

రాయవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి గాడ్ 89వ జన్మదిన వేడుకల్లో భాగంగా రెండోరోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం పీఠంలో వైభవంగా నిర్వహించారు. తిరుపతికి చెందిన వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీనివాస గోవింద..శ్రీవెంకటేశా గోవిందా.. అంటూ భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపారు. వైఖానస ఆగమం ప్రకారం జరిగిన కార్యక్రమంలో తొలుతగా పీఠంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించారు. కల్యాణ కార్యక్రమంలో భాగంగా విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, సజ్జు అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, మధుపర్క సమర్పణ, కన్యాదానం, మాంగళ్యపూజ, మాంగళ్యదారణ, తలంబ్రాలు కార్యక్రమాలతో స్వామివారి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించి హోమం, పూర్ణాహుతి జరిపించారు. అనంతరం వేంకటేశ్వరస్వామికి సహస్రనామాలతో కుంకుమార్చనలు నిర్వహించి అర్చక స్వాములు శ్రీనివాసుని కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈసందర్భంగా పీఠాధిపతి గాడ్ మాట్లాడుతూ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించడంవల్ల సకలశుభాలు కలుగుతాయన్నారు. ప్రవచనకర్త డాక్టర్ గొర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీనివాస కల్యాణాన్ని వివరిస్తూ చేసిన వ్యాఖ్యానం ఆకట్టుకుంది. కల్యాణం అనంతరం వేదపండితులు పీఠాధిపతి గాడ్‌కు శ్రీనివాసుని ప్రసాదాన్ని అందజేశారు. భక్తులకు గాడ్ ఆశీస్సులు అందుకున్నారు.

స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.1.84లక్షలు

కొత్తపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మందపల్లి శనేశ్వర(మందేశ్వర) స్వామివారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనములకు తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.1,84,912 ఒక్కరోజు ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమీషనరు నల్లం సూర్యచక్రధర రావు తెలిపారు.



మందపల్లి శనేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బాస్కెట్‌బాల్ టోర్నీ విజేతలకు ట్రోఫీలు అందజేత

ముగిసిన బాస్కెట్‌బాల్ టోర్నమెంటు పోటీలు

రామచంద్రపురం(ద్రాక్షారామ),జనవరి18 (ఆంధ్రజ్యోతి):బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఈస్ట్‌గోదావరి, రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కృత్తివెంటి పేర్రాజుపంతులు క్రీడాప్రాంగణంలో మూడురోజుల పాటు 14వ ఆలిండియా, 20 ఏపీ బాస్కెట్‌బాల్ టోర్నమెంటు పోటీలు శుక్రవారం అర్ధరాత్రితో ముగిశాయి. బాస్కెట్‌బాల్ టోర్నీ పురుషుల జట్టు విజేత సీఆర్‌పీఎఫ్ చండీఘర్ జట్టుకు రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి.స్టాలిన్ ట్రోఫీ అందజేశారు. బాస్కెట్‌బాల్ టోర్నీ మహిళలజట్టు విజేత ఎస్ఆర్ఎం చెన్నై జట్టుకు పారిశ్రామికవేత్త అడ్డూరి సంతోష్ వర్మ ట్రోఫీ అందజేశారు. రన్నరప్ జట్టు పటేల్ అకాడమీ చత్తీస్‌గడ్ జట్టుకు డా.కోటసతీష్‌కుమార్, రన్నరప్ పురుషుల జట్టుకు చిత్తూరు జట్టుకు మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మూడవ స్థానం పొందిన రామచంద్రపురం మహిళలు, సెంట్రల్ టాక్స్ హైదరాబాద్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ట్రోఫీ ప్రదానోత్సవ సమావేశంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్‌ఏపీ ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, డా.చెలికాని రామారావు, మాజీ క్రీడాకారులు, టీడీపీ నాయకులు అక్కల రిష్వంత్‌రాయ్, జనసేన నాయకుడు గొల్లపల్లి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



టోర్నీవిజేత సీఆర్‌పీఎఫ్ చండీఘర్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డాక్టర్ స్టాలిన్



టోర్నీ విజేత ఎస్ఆర్ఎం చెన్నై జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అడ్డూరి సంతోష్ వర్మ

సందేశమిస్తూ.. సామాజిక అంశాలను స్పృశిస్తూ

భోగాపురంలో ఆకట్టుకుంటున్న జాతీయస్థాయి నాటిక పోటీలు


అసత్యం నాటికలోని ఓ సన్నివేశం


ఇది రహదారి కాదు నాటికలోని ఓ సన్నివేశం

పిఠాపురం/పిఠాపురం రూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): భార్యాభర్తలు లక్షల్లో సంపాదిస్తూ పిల్లలు కనకపోవడం, దానికి డింక్ (డబుల్ ఇన్‌కమ్ నో కిడ్స్) అని పేరు పెట్టడం ఏ సంస్కృతి. ఇందుకోసం మాతృత్వాన్ని పణంగా పెట్టడం తగదు అంటూ సందేశాన్ని ఇస్తూ, అదే సమయంలో పలు సామాజిక అంశాలను స్పృశిస్తూ ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం భోగాపురం గ్రామంలో భోగాపురం నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి నాటిక పోటీల్లో భాగంగా రెండోరోజు 3 నాటికలను ప్రదర్శించారు. నేటి యువతరం ప్రయాణిస్తున్న పెడ ధోరణులను వివరిస్తూ వారిని సరైన మార్గంలో పెట్టాలని హైదరాబాదు మిత్ర క్రియేషన్స్ కళాకారులు ప్రదర్శించిన ఇది రహదారి కాదు నాటిక చాటిచెప్పింది. మన దేశంలో కావాల్సినంత స్వేచ్ఛ ఉందని, దానిని సద్వినియోగం చేసుకోవాలి తప్ప వక్రమార్గం పట్టించవద్దని, పిల్లలను కనబోమని చెబుతూ దానికి వింత పేర్లు పెట్టుకోవడం తగదని హితవు పలికారు. పంది కూడా తన పిల్లలను సంరక్షించుకోవడానికి ఎంతకైనా తెగిస్తుందని, అటువంటి పవిత్రమైన మానవ జన్మ పొందిన మనం పిల్లలు లేకుండా చేసుకుంటారా అని ప్రశ్నించారు. దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ గ్రాండ్‌మాస్టర్‌ను అందించిన తల్లి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ దారి తప్పిన ఒక యువజంటను చక్కదిద్దిన విషయాన్ని ఈ నాటికలో ప్రదర్శించారు. ఆకురాత్రి భాస్కరచంద్ర ఈ నాటికను రచించగా, ఎస్ఎం భాషా దర్శకత్వం వహించారు.

జీవితం ఒక రంగస్థలం

జీవితం ఒక రంగస్థలమని, ఇందులో అందరు నటీనటులేనని, ఎవరి పాత్ర వారి పోషించి అదృశ్యమవుతారని, ఆ పాత్రలకు ప్రాణప్రతిష్ఠ చేసే వారే మహానటులని విజయవాడ అభ్యుదయ ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించిన ఆంగీకం భువనం యస్య నాటిక ద్వారా తెలియజేశారు. ఆర్థిక అంశాలతో ముడిపడిపోతున్న జీవితాల్లో ప్రేమానురాగాలకు స్థానం ఉండదని, తాను బాధపడుతూ, ప్రాణాపాయస్థితికి చేరిన తన వద్ద డబ్బును భర్తకు అందించడం, వైద్యులు వారిస్తున్నా నాటక ప్రదర్శనలో పాల్గొని స్వర్ణ కమలం సాధించి అదే వేదికపై ఒరిగిపోయిన ఒక కళాకారిణి ఇతివృత్తాన్ని ప్రదర్శించారు. అనంత హృదయరాజు ఈ నాటికను రచించగా, వేంపాటి రమేష్ దర్శకత్వం వహించారు.

కంటికి కనిపించేది అంతా సత్యం కాదు, కనిపించనది అసత్యం కాదని విశాఖ ఉక్కునగరానికి చెందిన చైతన్య కళాస్రవంతి కళాకారులు తాము ప్రదర్శించిన అసత్యం నాటిక ద్వారా వివరించారు. యధార్థమైనా సరే చెడుకు దోహదపడితే అది అసత్యం, అబద్ధమైనా అది మంచికి ఉపయోగపడితే అది సత్యమని చాటిచెబుతారు. మోదుగు శ్రీసుధ రచించిన కథను పిన్నమనేని మృత్యుంజయరావు నాటకీకరణ చేయగా, పి.బాలాజీనాయక్ దర్శకత్వం వహించారు.

వారాహి పురస్కారం అందజేత

ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు సీహెచ్.మహేష్‌కు వారాహి విశిష్ట రంగస్థల ప్రతిభా పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. భోగాపురం నాటక కళాపరిషత్ అధ్యక్షుడు అడపా సూరిబాబు,కళాకారులు పాల్గొన్నారు.


దర్శకుడు మహేష్‌కు వారాహి విశిష్ట రంగస్థల ప్రతిభా పురస్కారం అందజేస్తున్న దృశ్యం

చెస్‌తో మేధాశక్తి పెంపుదల

- ఆల్‌ఇండియా చెస్ ఫెడరేషన్ అర్బిటర్స్ కమిషన్ చైర్మన్ రాజేష్
- 'శ్రీప్రకాష్'లో రెండో రోజు జాతీయస్థాయి చెస్ పోటీలు



రాజేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం


చెస్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

పెద్దాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల మేధాశక్తి పెంపొందించేందుకు చెస్ దోహదపడుతుందని ఆల్‌ఇండియా చెస్ ఫెడరేషన్ అర్బిటర్స్ కమిషన్ చైర్మన్ ఆర్.రాజేష్ అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో జరుగుతున్న జాతీయ స్థాయి స్కూల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా రెండవ రోజు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. చెస్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీప్రకాష్ పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు తమలోని దాగి ఉన్న మేధా శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.పోటీలను తిలకించి క్రీడాకారులకు మెళకువలను నేర్పించారు. కార్య క్రమంలో ఏపీ చెస్ అసోసియేషన్ చైర్మన్ కేవీవీశర్మ, కార్యదర్శి ఏసీఏ అడుసుమిల్లి, అనంతరామ్, పాఠశాల డైరెక్టర్ సీహెచ్. విజయ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'నవోదయ' ప్రవేశ పరీక్ష


ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు

పెద్దాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయలో ఆరవ తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 37 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. ప్రవేశ పరీక్ష కోసం 8971 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6499 మంది విద్యార్థులు హాజరయ్యారని, 2472 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని చెప్పారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు...

రూ.11 వేల కోట్ల ప్యాకేజీ హర్షణీయం

ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్లు ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని రాజమహేంద్రవరం ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సమస్యను ఎప్పటికప్పుడు లేఖల ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనేకసార్లు కార్మికులను కేంద్రమంత్రి కుమారస్వామి వద్దకు తీసుకెళ్లి వారి ఇబ్బందులను వివరించామని, ప్రైవేటీకరణ చేయబోమని కుమారస్వామి తమకు ధైర్యం చెప్పారని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఉండడం వల్లే ఆశించిన కల సాకారమైందన్నారు.

ఫిబ్రవరి 4 నుంచి అంతర్వేదిలో...

శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు

- అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలి
- ముందస్తు ఏర్పాట్లపై కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్, పాల్గొన్న ఎస్పీ కృష్ణారావు

అమలాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లాస్థాయి అధికారులతో కల్యాణోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4 నుంచి 13వ తేదీ వరకు కల్యాణోత్సవాలు జరుగుతాయన్నారు. 4న రథసప్తమి నుంచి కల్యాణోత్సవాలు ప్రారంభమై 10 రోజుల పాటు గ్రామోత్సవం, స్వామివారి దర్శనాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. 5వ తేదీన గరుడ పుష్పక వాహనంపై మాడవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం, 6న హంస వాహనం, 7న గజమాల అలంకరణ కార్యక్రమం అనంతరం రాత్రి 10.30 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు స్వామివారి తిరు కల్యాణోత్సవం, భద్రాద్రి రాములోరి కల్యాణం మాదిరిగా ఆరుబయట ప్రాంగణంలో వైభవంగా జరుగుతుందన్నారు. అనంతరం భక్తులు శిఖర దర్శనం చేసుకుంటారని ఆయన తెలిపారు.

12ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు

స్వామివారి కల్యాణాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా 12ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ కోసం ప్రత్యేక కంపార్టుమెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయంలో వీఐపీ, శీఘ్ర సాధారణ దర్శనాల కోసం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 8న అక్షింతల సేకరణ పంపిణీ కార్యక్రమాలు, స్వామివారి రథోత్సవం జరుగుతుంది. 9, 10, 11 తేదీల్లో స్వామివారి గ్రామోత్సవాలు, దర్శన కార్యక్రమాలు యథావిధిగా ఉంటాయి. 12న స్వామివారి చక్రవారీ సముద్రస్నానం, ఉదయం 8 గంటల నుంచి సంప్రోక్షణ, స్వామి అర్చన కార్యక్రమాలు, వేద పురోహితులు నిర్వహిస్తారు. 13న నదీ విహారంలో మూడు రౌండ్లుగా తెప్పోత్సవం కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తారు. ఆర్టీసీ అధికారులు భక్తుల సౌకర్యార్థం దేవాలయం వరకు బస్సులు నడిపే అవకాశాలపై ప్రాథమిక సర్వే నిర్వహించాలని ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ అధికారులకు సూచించారు. స్నానఘట్టాల వద్ద భక్తుల భద్రత కోసం మత్స్యశాఖ ఆధ్వర్యంలో నాలుగు రెస్క్యూ బోట్లు, వంద మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక పోలీసులు మెరైన్ పోలీసులను సమన్వయం చేసుకుని భక్తుల శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు దేవస్థానం బయట బారీకేడింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీర్లు అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి కంట్రోల్ రూముకు అనుసంధానం చేయాలని కలెక్టర్ తెలిపారు.

నిరంతరం విద్యుత్ సరఫరా

పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, లైటింగ్‌ను భక్తులు సంచరించే రహదారి పొడవునా ఏర్పాటు చేయాలన్నారు. దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూము నుంచి భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు 60 తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు తాగునీటి వసతి సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలన్నారు. డీపీవో ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను నియమించి సంపూర్ణ పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. రథోత్సవానికి వీలుగా మాఢవీధుల్లో తొలగించిన విద్యుత్ వైర్లను రథోత్సవం ముగిసిన తరువాత తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదు ప్రాథమిక వైద్య శిబిరాలు, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. అబ్కారీ అధికారులు పది రోజుల పాటు మద్యం షాపులను మూసివేయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ స్వామివారి కల్యాణం, తెప్పోత్సవం, సముద్ర స్నానఘట్టాల ప్రక్రియల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అధికారులంతా పూర్తి సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కూడా పాల్గొంటాయన్నారు. డీఐపీఆర్వో నేతృత్వంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఉత్సవాల కవరేజ్ చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో కె.మాధవి, అదనపు ఎస్పీ ప్రసాద్, డీఎస్పీ,జిల్లాస్థాయి అధికారులు ఉన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి


బలభద్రపురంలో మృతిచెందిన శ్రీను

బిక్కవోలు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. గ్రామ వీఆర్వో మాచవరపు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అనపర్తికి చెందిన గదుల శ్రీను (57) బలభద్రపురంలోని రామకృష్ణ ఇంజనీరింగ్ వర్క్‌షాపులో పనిచేస్తున్నాడు. వర్క్‌షాప్‌లో పని నిమిత్తం గ్రామంలో వేరే చోటకు వెళ్లి తిరిగి మోటార్‌సైకిల్‌పై శ్రీను వస్తుండగా దేవి సెంటర్‌లోని గుబ్బాలమ్మ గుడి వద్ద వెనుక నుంచి కొమరిపాలెం మురళీమోహన రైస్‌మిల్లుకు చెందిన లారీ ఢీకొనడంతో సిమ్మెంట్‌రోడ్డుపై పడి తలకు తీవ్రగాయాలు కాగా అక్కడి కక్కడే మృతి చెందాడు. పోలీసులకు వీఆర్వో సమాచారం అందించారు.

'మెడికల్ కాలేజీ సీట్ల సర్దుబాటు విధానం మార్చుకోండి'

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కాలేజీ సీట్లు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులే కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. రాజమహేంద్రవరం రాజీవ్‌గాంధీ విద్యాసంస్థల్లో శనివారం విలేకరులతో మాట్లాడారు. సీట్లు సర్దుబాటు విధానం మార్చుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లోపభూయిష్టంగా ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హర్షకుమార్ తనయుడు జీవీసుందర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో పట్టభద్రులైన ఓటర్ల సమగ్ర డేటాను కూటమి అభ్యర్థి తస్కరించారని, దీనిపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి కర్ణాటక సంగీత గాత్ర, వీణా వాయిద్య పోటీలు

కార్పొరేషన్ (కాకినాడ), జనవరి 18(ఆంధ్రజ్యోతి): సంగీత విద్వాత్ సభ 77వ వార్షికోత్సవం సందర్భంగా కాకినాడ సూర్యకళామందిరంలో ఈనెల 19 నుంచి 26 వరకు రాష్ట్రస్థాయి కర్ణాటక సంగీత గాత్ర, వీణా వాయిద్య పోటీలు నిర్వహిస్తున్నారు. 19న ఉదయం 9గంటల నుంచి నిర్వహించే పోటీల్లో 16 ఏళ్లల్లోపు బాల బాలికలు జూనియర్లు గాను, 17ఏళ్ల నుంచి 26ఏళ్ల మధ్య వారు సీనియర్లు గాను పరిగణిస్తామని నిర్వాహకులు తెలిపారు.

జూనియర్ల విభాగం పోటీల్లో పాల్గొనేవారు ఆది తాళవర్ణం రెండో తాళంలో పాడాలి.. వాయించాలి. మూర్తిత్రయం కృతుల్లో కనీసం ఇద్దరి కృతులు, పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్‌వారి కృతి అందజేసి అందులో న్యాయ నిర్ణేతలు కోరిన కృతిని పాడి, వాయిం చాల్సి ఉంది.

సీనియర్ల విభాగంలో ఆది తాళవర్ణం రెండో తాళంలో పాడాలి, వాయించాలి. మూర్తిత్రయం కృతుల్లో కనీసం ఇద్దరి కృతులు, పట్నం సుబ్రహ్మణ్యం అయ్య వారి కృతి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడి,వాయించాలి. రాగం నెరవల్, స్వరం చేయడం తప్పనిసరి.

బహుమతులు ఇలా...

గాత్ర విభాగంలో సీనియర్లకు ప్రథమ బహుమతి రూ.4వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు. జూనియర్ల విభాగంలో ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.వెయ్యి. వీణ విభాగంలో సీనియర్లకు ప్రథమ బహుమతి రూ.4వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు, జూనియర్ల విభాగంలో ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.వెయ్యిగా ఇవ్వనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు.

పీసా చట్టంపై శిక్షణా తరగతులు

సామర్లకోట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పీసా చట్టంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా సామర్లకోట ఈటీసీ ఆవరణలో నిర్వహిస్తున్న 2రోజుల శిక్షణా తరగతులను క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని విస్తరణ శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ పేర్కొన్నారు. కేంద్రం ఆవరణలో శనివారం పీసా చట్టంపై మొదటి బ్యాచ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం నుంచి పశ్చిమ గోదావరి వరకు 5 జిల్లాలకు సంబంధించి సుమారు 108మంది హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళికలు రూపొందించేందుకు ఇటువంటి శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని, ఇక్కడ శిక్షణ పొందిన ఎంపోటీలు క్షేత్రస్థాయిలో కింది స్థాయి అధికారులకు ఇవ్వాల్సిఉందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. జాయింట్ డైరక్టర్ శ్రీదేవి, డిప్యూటీ డైరెక్టర్ రామనాథం పలు అంశాలపై సమగ్రంగా వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన ఎంపోటీలు ఏజెన్సీ ప్రాంతాల అధికారులకు ఫిబ్రవరి, మార్చిలో 2 రోజుల శిక్షణా తరగతులు ఇవ్వాల్సి ఉందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఫ్యాకల్టీలు శ్రీనివాసరావు, అంజనేయులు, ఎం.చక్రపాణీరావు, వి.ప్రసాద్, నీహారిక, డీఆర్ఎన్ పద్మజ పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసినవారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్



కానిస్టేబుల్ అభ్యర్థులకు

ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు


పరుగు పందెంలో పురుష అభ్యర్థులు

కాకినాడ క్రైం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ నియామక ఎంపిక ప్రక్రియలో భాగంగా జరుగుతున్న పురుష, మహిళల దేహదారుఢ్య పరీక్షలు శనివారంతో ముగిశాయి. ఏపీఎస్పీ ఐఆర్ బెటాలియన్‌లో 630 కానిస్టేబుళ్ల, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 381 సివిల్ కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకిగాను జరిగిన ఈ ఎంపిక ప్రక్రియకు 6,333మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 4993మంది హాజరై 2857మంది అర్హత సాధించారు. 1,449 మంది మహిళా అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1066మంది హాజరై 472మంది అర్హత సాధించారు. మొత్తంగా కలిపి 7,782మంది హాజరుకావాల్సి ఉండగా 6059 మంది హాజరై 3329మంది అర్హత సాధించారు. గతనెల 30న ప్రారంభమైన ఈ దేహదారుఢ్య పరీక్షలు ముగిశాయి. శనివారం పురుష, మహిళా అభ్యర్థులు కలిసి మొత్తం 564 మంది హాజరు కాగా తదుపరి పరీక్షకు 318మంది అర్హత సాధించారు. పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్‌రావ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావ్ పర్యవేక్షించారు.


మహిళల ఎత్తు పరిశీలిస్తున్న దృశ్యం

కబడ్డీ పోటీలకు రిఫరీల ఎంపిక


రిఫరీలను అభినందిస్తున్న డీఈవో రమేష్

సామర్లకోట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లో ఈనెల 28 నుంచి జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కాకినాడ జిల్లాకు సామర్లకోటకు చెందిన బోగిళ్ళ మురళీకుమార్, గుడారి గుంట పీడీ ఎం.శ్రీనివాసకుమార్‌ను ఎంపిక చేస్తూ జాతీయ స్థాయి క్రీడా మండలి నుంచి ఉత్తర్వులు రావడంతో శనివారం వారిని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ అభినందించారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి ప్రోకబడ్డీ పోటీలకు న్యాయ నిర్ణేతగా మురళీకుమార్ పలు దఫాలు హాజరైన విషయం విదితమే. జాతీయస్థాయిలో జరగనున్న కబడ్డీ పోటీలకు కాకినాడ జిల్లాకు చెందిన ఇద్దరు ఫిజికల్ డైరెక్టర్లు ఎంపిక కావడం జిల్లాకే ఎంతో గర్వకారణం అని డీఈవో అభినందించారు. వారిని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు విక్టరీ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి శ్రీకాంత్ అభినందించారు.

గణతంత్ర వేడుకలకు 'ముక్కామల' బృందం


బృంద సభ్యులు

అంబాజీపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ నెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ఏపీ శకటం వద్ద ప్రదర్శన ఇచ్చేందుకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల పుసపులేటి నాగబాబు, కుమార్‌ల కళాకారుల బృందం 16మంది సభ్యులు ఎంపికయ్యారు. ఈ నెల 12న ఢిల్లీ చేరుకుని రిహార్సల్స్ చేస్తున్నారు. 26న ఏపీ కొప్పాక బొమ్మల ఆంధ్రప్రదేశ్ శకటాన్ని ఏపీ తరుపున ఢిల్లీలో ప్రదర్శించనున్నారు. ఢిల్లీలో నాగబాబు బృందానికి మూడోసారి ఏపీ తరుపున ప్రదర్శన ఇచ్చేందుకు అవకాశం దక్కింది. 2003లో జగ్గన్నతోట ఏకాదశ రుద్రుల ప్రభల థీమ్‌ను ప్రదర్శించిన సమయంలో నాగబాబు బృందం ఆకట్టుకుంది. కోనసీమ ప్రభల థీమ్‌ను ఢిల్లీలో జరిగిన పరేడ్‌లో ప్రదర్శించి ప్రతిభ కనబరిచారు. మరోసారి ఐఅండ్‌పీఆర్ జేడీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే ప్రదర్శనలో పాల్గొనడం పట్ల నాగబాబు బృందం కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి భద్రతా వారోత్సవాల ర్యాలీ

అమలాపురంటౌన్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రహదారి భద్రతపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత డివిజన్ కార్యాలయం వద్ద సదస్సు నిర్వహించారు. కార్యనిర్వాహక ఇంజనీర్ పులి రామకృష్ణ, సీపీవో వెంకటేశ్వర్లు మాట్లాడారు. నల్లవంతెన నుంచి ఎర్రవంతెన వరకు ర్యాలీచేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన

అమలాపురం టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా వారోత్సవాల నేపథ్యంలో పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో వాహనదారులకు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. అమలాపురం తాలూకా ఎస్‌ఐ వై.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో కామనగరువు బైపాస్‌రోడ్డులో అవగాహన సదస్సు నిర్వహించారు.

కాలుష్య రహిత సమాజానికి కృషిచేయాలి




ముమ్మిడివరం: అనాతవరంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు
అమలాపురం: ఈదరపల్లిలో స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞలో పాల్గొన్న డీపీవో శాంతలక్ష్మి

- ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

ముమ్మిడివరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని కాలుష్య రహిత సమాజానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. అనాతవరంలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర దివస్‌లో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని రోడ్లుశుభ్రపరిచే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ మిమ్మితి చిరంజీవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురసాల శివబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, శీలం వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోలా గంగాభవానీ, జడ్పీటీసీ కుడుపూడి శంకరరావు, వాసంశెట్టి పట్టాభిరామయ్య, పెయ్యల పరశురాముడు, గుబ్బల తాతబ్బాయి, కుంచే శ్రీను, మునికోటి ఏసుబాబునాయుడు, అందే శ్రీను, యిళ్ల శ్రీను, పెయ్యల వెంకటరమణ, పేరిచర్ల సురేష్ రాజు, నిమ్మన వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ మధుసూదన్, ఎంపీడీవో తాడి శ్రీవెంకటాచార్య, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వెలుగు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, కమిషనర్ పి.రవివర్మలు పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరంలో శనివారం రోడ్ల శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. తొలుత ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేనేజర్ నూకరాజు, ఏఈ సుధాకర్, సీపీవో రాజేష్ బాబు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణరాజు, నగర పంచాయతీ, సిబ్బంది, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చాలి

మామిడికుదురు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చాలని ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు సూచించారు. మామిడికుదురులో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. రోడ్లను శుభ్రపరిచి, చెత్తను దూర ప్రాంతాలకు తరలించారు. సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఈవోపీఆర్డీ ఎ.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ మండలంగా ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవడం ద్వారా స్వచ్ఛ మండలంగా ఉప్పలగుప్తాన్ని తీర్చిదిద్దుతామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి షంషే, ఎంఈవో సత్తి సత్యకృష్ణ, ఎంపీడీవో కార్యాలయ పాలనాధికారి ఎంఎల్ఎన్ మూర్తి, ఏపీవో రాజామణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బోడసకుర్రులో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

అల్లవరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు బోడసకుర్రు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాలు నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసి అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి.రాంబాబు, మండల ప్రత్యేకాధికారి కర్నీడి మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.స్వామి, సర్పంచ్ రొక్కాల వి

జయలక్ష్మి, ఎంపీటీసీ దొమ్మేటి శ్రీశాంతిభవానీ, అడపా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.దుర్గాశ్రీనివాస్, ఈవోపీఆర్డీ యు.నాగేంద్ర, ఏపీఎం సయ్యద్, ఓలేటి పరమేశ్వరరావు, ముత్యాల బాబి, రేళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈదరపల్లిలో స్వచ్ఛ దివస్ ర్యాలీ

అమలాపురం రూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఈదరపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి డి.శాంతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛ దివస్ కార్యక్రమం విశిష్టతను వివరించారు. పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా పల్లెసీమలు పరిశుభ్రతతో స్వాగతం పలకాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎల్పీవో పి.బొజ్జిరాజు, ఎంపీడీవో ఉండ్రు బాబ్జిరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అడపా వెంకటసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ అడపా సత్తిబాబు, ఉపసర్పంచ్ పోలిశెట్టి వీరబాబు, ఈవోపీఆర్డీ జి.మంగాదేవి, పంచాయతీ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

అంబాజీపేట, జనవరి18(ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. స్థానిక మండలపరిషత్‌కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని ఎంపీడీవో జీవీ సరోవర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. సీడీపీవో వై. విజయశ్రీ, ఎంఈవో ఎం.ప్రకాష్, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని శుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రాజోలు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అధికారులు బాధ్యత తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రాజోలులో ర్యాలీ నిర్వహించారు.

స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్

మలికిపురం, జనవరి18(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఎంవీ.సత్యవాణి స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. మండలపరిధిలోని కార్యదర్శులు, వెలుగు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మలికిపురం సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, మండల పరిషత్ ఏవో మిల్టన్, కార్యదర్శులు సుభాకర్, సీతారాముడుపాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

ముమ్మిడివరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పళ్లవారిపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయం జీర్ణోద్ధరణ దశకు చేరుకోవడంతో ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టారు. శనివారం గ్రామంలో జరిగిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ సమావేశంలో నిమ్మకాయల సత్తిరాజు, రంగలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు శ్రీలక్ష్మీవిశ్వనాథ్ కుమార్తె బొరుసు సూర్యసుస్మిత, బాలసురేష్‌లు రూ.1,04,124 శనివారం అందజేశారు.

సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్






అమలాపురం: ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, పి.గన్నవరం:మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఐ.పోలవరం: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దాట్ల, రాజోలులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవ

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- జిల్లాలో ఎన్టీఆర్ వర్ధంతి
- నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

అమలాపురం టౌన్/రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే కాదు దేశంలోనే సంక్షేమ పథకాలను ప్రారంభించి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావుకు దక్కుతుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్, ఎర్రవంతెన వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ, గోకరకొండ వాసు, వలవల శివరావు, జంగా అబ్బాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈదరపల్లి ఆర్‌ఆర్ నగర్, కామనగరువు, బండారులంక గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈదరపల్లిలో పేదలకు వస్త్రదానం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు), మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి, పిచ్చిక శ్యామ్, బీరక శివయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో రాజులపూడి సత్యనారాయణ, కామనరాజు, వేముల శ్రీనివాస్‌గౌడ్, దాసరి సాయిబాబు, మల్లుల పోలయ్య, మంద గెద్దయ్య, సర్పంచ్ పెనుమాల సునీత, ఏకుల విజయ్, కాశిన బాబి తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారికి గౌరవాన్ని తీసుకువచ్చారు

అయినవిల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతిని అయినవిల్లి మండలంలో కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శానపల్లిలంకలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని, తెలుగువారికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చారని కొనియాడారు. అనంతరం విలస న్యూలైఫ్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ముఖ్య నేతలు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కారణజన్ముడు

రాజోలు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు కారణజన్ముడని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలులో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజోలు సంత మార్కెట్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన గజమాలతో నివాళులర్పించారు. అనంతరం రాజోలు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ బలహీనవర్గాలకు స్థానిక సంస్థల్లో రాజకీయంగా 34శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని ముందుకు నడిపించిన ఘనత ఒక్క ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు రక్తదానం చేసిన 29మందిని ఎమ్మెల్యే దేవ అభినందించారు. తాటిపాక మఠం వద్ద దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ భూపతిరాజు సాయిబాబురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల ఆధ్వర్యంలో 200మంది నిరుపేదలకు సాయిబాబురాజు సమకూర్చిన దుప్పట్లను అందజేశారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఎంపీపీ కేతా శ్రీను, మంగెన భూదేవి, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, అనుచూరి పురుషోత్తం, కట్టా సూరిబాబు, మానుకొండ దుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్ బాబు, కడలి నీటిసంఘం అధ్యక్షుడు గాలిదేవర వెంకన్నబాబు, సర్పంచ్ కడలి సత్యనారాయణ, ఎం.లక్ష్మి, పామర్తి రమణ పాల్గొన్నారు.

గూడు కల్పించిన మహోన్నత వ్యక్తి

ముమ్మిడివరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ వర్ధంతిని ముమ్మిడివరంలో శనివారం నిర్వహించారు. పోలమ్మ చెరువుగట్టున ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు, బలహీనవర్గాలకు కూడు, గూడు, గుడ్డ కల్పించిన మహోన్నత వ్యక్తి అన్నారు. పార్టీ నాయకులు గుత్తుల సాయి, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, అర్థాని శ్రీనివాసరావు, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజిబాబు, దాట్ల బాబు, యాళ్ల ఉదయ్, గోదశి గణేష్, కాశి లాజర్, కుంచనపల్లి నారాయణ, విళ్ల వీరాస్వామినాయుడు, నడింపల్లి శ్రీనివాసరాజు, మెండికమల, వాసంశెట్టి అమ్మాజీ, బొక్కా రుక్మిణి, కుడుపూడి మల్లేశ్వరి, అత్తిలి లక్ష్మీప్రసన్న, ముమ్మిడివరపు వరలక్ష్మి, రెడ్డి సుబ్బారావు, చింతలపూడి కొండబాబు, తొత్తరమూడి జ్యోతిబాబు, సత్తి నూకరాజు, దంగేటి శ్రీను, మట్ట సత్తిబాబుపాల్గొన్నారు.

ఎన్టీఆర్‌తోనే రాజకీయ చైతన్యం

పి.గన్నవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సామాన్యుల్లో సైతం రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కొనియాడారు. పి.గన్నవరంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సీహెచ్‌సీలో ఎమ్మెల్యే రోగులకు పండ్లు, పాలు అందిచారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సంసాని పెద్దిరాజు, మట్టపర్తి రామకృష్ణ, చొల్లంగి సత్తిబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, నక్కా సత్యనారాయణ, అంబటి భూలక్ష్మి, ఆరుమిల్లి సాయిబాబు, అన్నాబత్తుల హనుమాన్, శేరు శ్రీనుబాబు, కొక్కిరి లక్ష్మి, పులపర్తి సుజాత, అంబటి కోటేశ్వరరావు, గనిశెట్టి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

మామిడికుదురు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిరస్మరణీయుడని జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు కొనియాడారు. మామిడికుదురు బస్టాండు కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, బోనం బాబు, సూదా బాబ్జి, వర్ధినేని బాబ్జి, సాగి పాపయ్యరాజు, కడలి నూకరాజు, గంధం భాస్కర్, మల్లాడి విష్ణు, కాకి శ్రీనివాస్, సాపే ఏకాదశి, కుసుమ పెరుమాళ్ల కుమార్, ఉండ్రు రామారావు, యర్రంశెట్టి తాతబుజ్జి, కడలి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

చెయ్యేరులో నాయకుల నివాళి

కాట్రేనికోన, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వర్ధంతిని చెయ్యేరులో జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్, త్సవటపల్లి శ్రీను, త్సవటపల్లి నాగు, సూదా బాబూరావు, నంద్యాల వెంకటేశ్వరరావు, త్సవటపల్లి బీవీనారాయణమూర్తి(సీఎం), సలాది నానాజీ, యనమదల సత్యబాలాజీ, గుత్తుల సూర్యమహాలక్ష్మి, గిడ్డి చంటి, ఉచ్చుల నారాయణ, గాలిపల్లి శ్రీను, వాసంశెట్టి రాజారావు, పెసంగి రంగారావువర్మ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

ఐ.పోలవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. మురమళ్ల క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. జి.మూలపొలంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పూలమాలలువేసి నివాళులర్పించారు. సాగిరాజు సూరిబాబురాజు, గుత్తుల సాయి, దాట్ల పృథ్వీ, అఖిలేష్, సూరిబాబురాజు, కర్లపూడి రాజేష్, ఏలూరి మూర్తి, గంజా సుధాకర్, సంగాని వీరబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దేవ నివాళి

మలికిపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దిండి వై-జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గుండుబోగుల పెద్దకాపు, రాపాక నవరత్నం, బందెల పద్మ, ముదునూరి శ్రీనివాసరాజు, గోనిపాటి రాజు పాల్గొన్నారు.

తెలుగు వెలుగు ఎన్టీఆర్

ఉప్పలగుప్తం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని తెలుగుదేశం ఆధ్వర్యంలో శనివారం జరుపుకున్నారు. గొల్లవిల్లి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పలగుప్తం జీఎంసీ బాలయోగి పార్కులో ఎన్టీఆర్ శిలా విగ్రహానికి పూలమాలలు వేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సర్పంచ్ చిక్కం జంగమయ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, చిక్కం పెద్దబ్బులు, చీకట్ల ఏసు, ఆకేటి పెద్ద, సలాది శ్రీనివాసరావు, అడబాల సత్యనారాయణ, గెడ్డం సత్యనారాయణ, చిక్కం ఉమేష్, సలాది పట్టాభి, చిక్కం కాసు, గుర్రాల ప్రసాద్, పిల్లా బుజ్జి, చప్పిడి వెంకటేశ్వరరావు(కిరణ్), జిన్నూరి శ్రీనివాసరావు, ఆకుల వెంకటరమణ, కడలి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

అంబాజీపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఆయనకు నివాళులర్పించారు. అంబాజీపేట పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లేటికుర్రు, అంబాజీపేట, కె.పెదపూడి, నందంపూడి తదితర గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబాజీపేట, పుల్లేటికుర్రులో నాగాబత్తుల వెంకటసుబ్బారావు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో సమకూర్చిన దుప్పట్లను పేదలకు అందించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి

అంతర్వేది, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యెంట్రుకోనలో అంబేడ్కర్ విగ్రహం తొలగింపు



అంబేడ్కర్ విగ్రహం తొలగింపులో తహశీల్దార్, సీఐ తదితరులు చర్చిస్తున్న సీఐ డి.ప్రశాంత్‌కుమార్

అల్లవరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు ఆదేశాల మేరకు తహశీల్దార్, పోలీసు, ఇరిగేషన్ అధికారుల సమక్షంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ అల్లవరం మండలం యెంట్రుకోన కాల్వగట్టు పొలమూరివారిపేట పరిధిలో అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం తొలగించారు. పోలీసు అధికారులు చాకచక్యంగా వ్యవహరించి ముందుగా చర్చలు జరపడంతో దళిత యువకులేఅంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించారని ఎస్‌ఐ జి.హరీష్‌కుమార్ విలేకరులకు తెలిపారు. తహశీల్దార్ వీవీఎల్ నరసింహం సమక్షంలో రూరల్ సీఐ డి.ప్రశాంత్‌కుమార్ దళిత యువకులతో చర్చలు జరిపారు. హైకోర్టు ఆదేశాలను, రాజ్యాంగాన్ని గౌరవిద్దామని, ఎటువంటి ఉద్రేకాలకు పోకుండా యువకులు సమన్వయంతో వ్యవహరించాలని సీఐ వారితో చర్చలు జరిపారు. డ్రోన్ కెమెరాతో సమస్యాత్మక గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేశారన్నారు. యెంట్రుకోన కాల్వగట్టు రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుపై వాసర్ల మహాలక్ష్మి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైకోర్టు ఆదేశాలు అమలు చేశామని ఎస్‌ఐ హరీష్‌కుమార్ తెలిపారు. అధికారుల సమక్షంలో విగ్రహంతొలగింపులో దళిత యువకులు సహకారం అందించారన్నారు.కొందరు యువకులు యెంట్రుకోన పంచాయతీ వద్ద సిబ్బందితో వాగ్వివాదానికి దిగగా ఎస్‌ఐ కుమార్ చేరుకునివారిని శాంతింపచేశారు. అంబేడ్కర్ విగ్రహం తొలగించిన ప్రాంతంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశామన్నారు. తహశీల్దార్‌తో పాటు ఇరిగేషన్ ఏఈ రెహ్మాన్, పంచాయతీ సిబ్బంది సమక్షంలో విగ్రహం తొలగింపు జరిగిందన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక

యానాం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) యానాం శాఖలో స్విమ్మింగ్‌లో శిక్షణ పొందుతోన్న క్రీడాకారుడు ప్రేమ్ కుమార్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సెంటర్ ఇన్‌చార్జ్ ఉదయకుమార్ తెలిపారు. ఈనెల28 నుంచి ఫిబ్రవరి4వరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో జరగనున్న నేషనల్ గేమ్స్‌లో 50మీటర్ల ఫ్రీస్టైల్‌కు పుదుచ్చేరి జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కుమార్ స్విమ్మింగ్ కోచ్‌లు ఉదయకుమార్, రవితేజ వద్ద శిక్షణ పొందుతున్నాడు.

రైతులకు అన్యాయం జరగకుండా రీసర్వే ప్రక్రియ

అమలాపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భూయజమానులకు, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ఎవరి భూములు వారికే దక్కే విధంగా రీసర్వే అప్‌డేట్, డేటా ఎంట్రీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అమలాపురం ఆర్డీవో కె.మాధవి సూచించారు. ఆర్డీవో కార్యాలయంలో శనివారం డివిజన్ పరిధిలోని మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారుల శిక్షణ కార్యక్రమం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూసమస్యలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సానుకూలంగా పరిష్కరించాలన్నారు. డేటా ఎంట్రీ, రీసర్వే శిక్షణను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వేలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

యానాం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ ఎస్‌ఐ శేరు నూకరాజు ఆధ్వర్యంలో శనివారం యానాం ప్రధాన కూడలి వద్ద విద్యార్థులు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

ఘనంగా రుద్రరాజు జన్మదిన వేడుకలు

అమలాపురంరూరల్, జనవరి18(ఆంధ్రజ్యోతి): పీసీసీ మాజీ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలను అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కొంకాపల్లి శివారు హరిమనో వికాసకేంద్రం ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. చిన్నారులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి బియ్యం బస్తాలు అందజేశారు. పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, నిమ్మకాయల ప్రసాద్, జోగి అర్జునరావు, సాధనాల చినసత్యనారాయణ, దేవరపల్లి రాజేంద్రబాబు, నడింపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు. పట్టణశాఖ అధ్యక్షుడు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో వద్ద శ్రీవీరాంజనేయస్వామి ఆలయప్రాంగణంలో రుద్రరాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

అన్నదాన ట్రస్టుకు రూ.50వేలు విరాళం

అయినవిల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామి అన్నప్రసాద ట్రస్టుకు శనివారం అల్లవరానికి చెందిన కొమ్మూరి సత్తిబాబు-వసంతలక్ష్మి దంపతులు రూ.50,001 విరాళం అందజేశారు.

క్రికెట్ విజేత కొండుకుదురు

ఐ.పోలవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): 32ఏళ్లుగా నిర్వహిస్తున్న బాబూ జగ్జీవన్‌రామ్ క్రికెట్ టోర్నమెంటు విజేతగా కొండుకుదురు టీమ్ నిలిచింది. సంక్రాంతి సందర్భంగా కొమరగిరిలో నిర్వహించిన టోర్నమెంటులో 10జట్లు పాల్గొన్నాయి. కొత్త మురమళ్ళ, కొండుకుదురు మధ్య జరిగిన ఫైనల్స్‌లో కొండుకుదురు విజయం సాధించింది. మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఉందుర్తి వెంకట్రావు శనివారం విజేతకు ట్రోఫీ అందించారు. వీధి శేఖర్‌బాబు, లక్కవరపు రాజశేఖర్, వీధి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

యానాం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): యానాం శివారు మెట్టకుర్రులో గల జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు. శనివారం స్థానిక మహాత్మాగాంధీ బాలుర ఉన్నతపాఠశాల, రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో జరిగిన ప్రవేశ పరీక్షకు యానాం విద్యాశాఖ పరిధిలోని వివిధ పాఠశాలల్లో 5వతరగతి చదువుతోన్న 427మంది విద్యార్థులకు 297మంది హాజరైనట్లు తెలిపారు.

ఇ-పంట నమోదు త్వరితగతిన పూర్తిచేయాలి

ముమ్మిడివరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వరి పంట సాగు చేస్తున్న రైతులంతా తప్పనిసరిగా ఇ-పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరం రైతు సేవా కేంద్ర, రాణేలంక రైతు సేవా కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఇ-పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. రైతులంతా గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందితో తప్పనిసరిగా ఇ-పంట నమోదు చేసుకోవాలన్నారు. ఇ-పంటతో పాటు ఈకేవైసీకూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇ-పంట, ఈకేవైసీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఏవో ఎస్.ప్రసన్నకుమార్, ఏఈవో పి.కృష్ణయ్య ఉన్నారు.

పోటెత్తిన భక్తులు

అంతర్వేది, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు బారులు తీరారు. దేవస్థానం ప్రాంగణం, అన్నప్రసాద ట్రస్టు వద్ద భక్తులు పోటెత్తారు. దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు సఖినేటిపల్లి మండలం గొంది గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాసరావు-లక్ష్మీపద్మావతి దంపతులు రూ.1.25లక్షలు విరాళం అందజేసినట్టు అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు. దాత కుటుంబానికి ఆలయ సూపరింటెండెంట్ పి.విజయసారథి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

పి.గన్నవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): నాగుల్లంక శ్రీశ్రీబాలబాలాజీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆకుల సత్యనారాయణ, అధ్యక్షుడిగా వీరా రవి, ఉపాధ్యక్షుడిగా కుక్కల శ్రీను, కార్యదర్శిగా చెల్లుబోయిన వీర వెంకటసత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా నల్లి సువర్ణరాజు, కోశాధికారిగా వాసంశెట్టి పల్లంరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యనమదల శ్రీనివాసరావు, పితాని సుబ్రహ్మణ్యం, బి.అబ్బాష్, సుంకర రాంబాబు, గణపరెడ్డి శివాజీ, వాసంశెట్టి బుల్లిమయ్యా తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

పి.గన్నవరం, జనవరి18: పి.గన్నవరం జడ్పీ హైస్కూల్లో శనివారం జరిగిన జవహర్ నవోదయ పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పి.రాంబాబు, కేఆర్ కృష్ణయ్య తనిఖీ చేశారు. పరీక్ష జరుతున్న తీరు, నిర్వహణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలను సీఎస్ డీఎస్వీ ప్రసాద్, సెంటర్ లెవల్ అబ్జర్వర్ జి.అమ్మిరాజులు ఫ్లయింగ్‌స్క్వాడ్‌కు వివరించారు. 282మంది పరీక్షకు హాజరు కావాల్సివుండగా 225మంది హాజరయ్యారు.

వివేకానంద విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు



ముఖ్యమంత్రితో వివేకానంద విద్యార్థులు

మలికిపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 24న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన యువమార్పు తయారీదారుల సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద స్కూలుకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పెసల భువనసాధిక, నల్లి రోజిలిన్ ప్రాజెక్టును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ప్రదర్శించారు. అలాగే ఈప్రాజెక్టును కుప్పంలోని ద్రవిడియన్ యూనివర్సిటీలో జరిగిన 1ఎం1బి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన 1ఎం1బి గ్రీన్ స్కిల్ అకాడమీ సెంటర్ ప్రారంభించడానికి విచ్చేసిన సీఎం చంద్రబాబుకు ప్రాజెక్టును విద్యార్థులు స్వయంగా వివరించారు. విద్యార్థులను సీఎం ప్రశంసించినట్టు పాఠశాల కరస్పాండెంట్ పీవీవీ ప్రసాద్ తెలిపారు.

దాడి కేసులో ఇరువర్గాలపై కేసు నమోదు

అంబాజీపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా ఈనెల 14న ముక్కామల హైస్కూల్ వద్ద నిర్వహించిన కోడిపందాల శిబిరం సమీపంలో జరిగిన ఇరువర్గాల దాడికి సంబంధించి కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.చిరంజీవి తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోడిపందాలు నిర్వహిస్తుండగా ముక్కామల హైస్కూల్ రోడ్డులో మోటార్‌సైకిల్ రోడ్డుపైనే పార్కింగ్ నిర్వహించారు. పార్కింగ్‌విషయంలో పిల్లా పవన్, మట్టపర్తి లోవరాజు, పిల్లి నరేష్‌ల మధ్యవివాదం ఏర్పడిఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. పలువురికి గాయాలయ్యాయి. పవన్ తండ్రి దుర్గాసోమరాజు ఇచ్చిన ఫిర్యాదుతో మట్టపర్తి లోవరాజు, పిల్లి నరేష్, మరో ఏడుగురిపై కేసు నమోదుచేశారు. కొప్పిశెట్టి వాసురాజు ఇచ్చినఫిర్యాదుతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆప్రాంతంలో సివిల్‌డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఇరువుర్ని వారించే ప్రయత్నంచేయగా అతడిపై దాడిచేసిన్నట్లు సమాచారం. రాజకీయఒత్తిళ్లతో కానిస్టేబుల్‌పై దాడి కేసును పోలీసులు నీరుగార్చారు.

వీఆర్ఏ మృతి

ముమ్మిడివరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అయినాపురం వీఆర్ఏగా పని చేస్తున్న మోకాటి సుదర్శనం(85) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు భార్య సుబ్బమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. తహశీల్దార్ ఎంవీ సుబ్బలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, గ్రామరెవెన్యూఅధికారులు సంతాపం తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

మలికిపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మలికిపురం ఏఎఫ్‌డీటీ హైస్కూల్‌లో 1974-75లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈసందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు ముప్పర్తి మారియ్య, బిళ్ల పేర్రాజు, ఆచార్యులు, మోహన్‌దాసులను సత్కరించారు. ఆత్మీయ సమావేశంలో లింగోలు మహాలక్ష్మి, అరవ చిట్టియ్య, కడలి ప్రసాద్, బెల్లంకొండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తాటిపాకలో ఆత్మీయ కలయిక

రాజోలు, జనవరి 18(ఆంధ్రజ్యోతి): తాటిపాక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000లో పదో తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు హైస్కూలు ఆవరణలో శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. గతానుభావాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో కలియ తిరుగుతూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఆనాడు పాఠాలు చెప్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో కట్టా సతీష్, కుకునూరి ప్రసాద్, రాము, సతీష్, వరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్, ఆర్డీవో అఖిల

పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం పదిలమే...

స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మన వెంటే ఉంటుందని మంత్రి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ జరిపారు. ర్యాలీ అనంతరం మానవహారం చేశారు. ర్యాలీలో పాల్గొన్న మంత్రి స్వర్ణా ంధ్ర, స్వచ్ఛాంధ్ర అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పారిశ్రామికవేత్త అడ్డూరి జగన్నాధవర్మ, టీడీపీ నాయకులు అక్కల రిష్వంత్‌రాయ్, పెంకె సాంబశివరావు, మాజీ కౌన్సిలరు అల్లం శ్రీనివాస్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌సీసీ విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మండపేట: పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేటలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి కేపీరోడ్డు మీదుగా రథం గుడి వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పి.నూకదుర్గారాణి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గడి సత్యవతి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మండపేట రూరల్‌లో: ద్వారపూడిలో పంచాయతీ కార్యదర్శి ఆకులు వీ.వీరమణ ఆధ్వర్యంలో స్వచ్ఛతహిసేవలో భాగంగా గ్రామంలో సచివాలయ ఉద్యోగులు, శానిటరి సిబ్బంది, కూటమి నాయకులు ప్రతిజ్ఞ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి, గోణం పుల్లయ్య, సచివాలయ ఉద్యోగులతోపాటు ఎంపీడీవో సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అర్తమూరులో జరిగిన ర్యాలీలో సర్పంచ్ గోలుగూరి అన్నపూర్ణ, ఉపసర్పంచ్ కర్రి జంబయ్యరెడ్డి, గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు నల్లమిల్లి వీరెడ్డి, ఎంపీడీవో పాల్గొన్నారు. ఏడిదలో జరిగిన ర్యాలీలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, ఈవో పీఆర్‌డీ దాసరి శ్రీనువాసరావు, కార్యదర్శి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తాపేశ్వరం, కేశవరం, పాలతోడు, వెలగతోడు, వై.సీతానగరం, మారేడుబాక, ద్వారపూడి, జెడ్.మేడపాడు తదితర గ్రామాల్లో ర్యాలీలు జరిపారు.

కె.గంగవరం: మండలంలోని గ్రామాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు జరిపారు. సచివాలయ సిబ్బంది పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయవరం: పరిసరాల శుభ్రతకు ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో ఎస్.కీర్తి స్పందన అన్నారు. శనివారం రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, వెలుగు ఏపీయం నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ ఎన్వీ రామారావు, ఎంపీడీవో వెంకటరామన్ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం సుధ, ఏవో రామస్వరూప్, ఎంఈవోలు ప్రసాద్, సాహెబ్ తదితరులు పాల్గొనగా 17 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో షట్లర్ రాజు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి చాగంటి సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ పంచాయతీలో సర్పంచ్ కొత్తపల్లి అరుణ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మానవహారం చేశారు. ముందుగా ర్యాలీ జరిపారు. వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ జరిపారు. ఆలయంలో పారిశుధ్య కార్యక్రమాలు జరపగా, ఆలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపేట: ఏపీని దేశంలోనే అత్యుత్తమ పరిశుభ్రత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మానవహారం జరిపారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి, వాసంశెట్టి సత్యనారాయణ, విళ్ళ మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలి ఆలయంలో సీనియర్ జడ్జి పూజలు

ఆత్రేయపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో శనివారం కన్స్యూమర్ కోర్టు సీనియర్ జడ్జి సీహెచ్ సుశి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఆలయ మర్యాదలతో అర్చక బృందం స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆలయ ఈవో వీహెచ్‌వీ రమణమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. దాతలు అన్నప్రసాద ట్రస్టుకు విరాళాలు ఇచ్చారు



స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

వేములపల్లిలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు


వేములపల్లిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన షెడ్లు

మండపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు అన్యా క్రాంతం కావటంతోపాటు ఇబ్బడిముబ్బడిగా దోచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూసర్వేలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతబాగోతం బయట పడుతున్నాయి. ద్వారపూడి పంచాయతీలో వున్న వేములపల్లిలో ఏపీఐఐసీకి కేటాయిం చిన సర్వే నెంబరు 359లో 33 ఎకరాలను చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు గతంలో టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. ఆ భూము లను తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం జగనన్న లేఅవుట్‌గా మార్చి పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించింది. అప్పటికే చిన్న తరహా పరిశ్రమలకు కేటాయించిన 33 ఎకరా లతోపాటు అదనంగా మరో 1.20 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. అం దులో రేకుల షెడ్డులు వున్నట్టు అధికారులు గుర్తించి వాటి యజమానికి రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసినట్టు మండల తహశీ ల్దార్ తేజేశ్వరరావు తెలిపారు. త్వరలో ఆక్రమణలకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఆయన అన్నారు.

వైద్య సేవలందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

కపిలేశ్వరపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శనివారం సీహెచ్‌సీలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధి నూతన కమిటీకి ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే వేగుళ్ళ, ఎంపీ గంటి హరీష్ మాధుర్ మెంబర్లుగా నేతల అన్నవరం, సంగాని సత్యనారాయణ, మేకా సత్యకుమారి, కన్వీనర్‌గా సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి కె. శివచక్రవర్తి, ఎంపీడీవో కె.రత్నకుమారిలతో తొలి సమావేశం జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపీడీవో రత్నకుమారి, తహ శీల్దార్ చిన్నారావు, టీడీపీ నాయకులు, పువ్వల చిట్టిబాబు, బలవరెడ్డి సత్తిబాబు తదితరులతో పాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్షలు

మండపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాధికారి ఎస్.రామచంద్రరావు తెలిపారు. పట్టణంలో ఎంపిక చేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో శనివారం ఎంట్రన్స్ నిర్వహించామన్నారు. ఈ పరీక్షకు 631 మంది హాజరుకావాల్సి ఉండగా 488 మంది హాజరైనట్టు ఆయన తెలిపారు.


కొత్తపేట పాతబస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు


ఆలమూరు మండలం జొన్నాడలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


కె.గంగవరం సెంటర్‌లో దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

యుగ పురుషుడికి ఘన నివాళి

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగువాడి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని మంత్రి సుభాష్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని రామచంద్రపురంలో టీడీపీ కార్యాలయంలో దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గుత్తుల బులిరాజు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ మూర్తి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్వంత్ రాయ్ తదితరులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం లయన్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, డాక్టర్ ఎం.రాంబాబు, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశంకర్, టీడీపీ నాయకులు వల్లూరి సురేష్, రవ్వా భూషణం, కుడుపూడి పణితేజ, పెంకె సాంబశివరావు, జనసేన నాయకుడు బుంగరాజు, కౌన్సిలరు అంకం శ్రీనివాస్, నారపరెడ్డి బలరాం, బీజేపీ నాయకులు కె.హరిబాబు, సలాది సతీష్‌నాయుడు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలమూరు: దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని బస్టాండు సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. చొప్పెల్ల, జొన్నాడ, మూలస్థానం, మడికి, గుమ్మిలేరు, పెదపళ్ల, చింతలూరు, మోదుకూరు, నర్సిపూడి, పెనికేరు, చెముడులంక తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు నివాళులర్పించారు.

కె.గంగవరం: దివంగత నందమూరి తారక రామారావు యుగ పురుషుడని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పాణింగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కోట గ్రామంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని పార్టీ సీనియర్ నాయకుడు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) ఆధ్వర్యంలో కూటమి నాయకులు జరిపారు. కె.గంగవరం సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మరివాడ చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని జరిపారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, కూటమి నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, కొత్తపల్లి మొరార్జీ, బలుసు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


రాయవరం: కూర్మాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

మండపేట: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ యుగ పురుషుడని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. టీడీపీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఆయన స్థానిక నేతలతో కరాచీ సెంటరులో వున్న ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, గడి రాంబాబు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, అంజానీ, చుండ్రు సోమరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట రూరల్‌లో: ద్వారపూడిలో దివంగత ఎన్‌టీఆర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి స్థానిక నేతలతో కలిసి నివాళులర్పించారు. అర్తమూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, పంచాయతీ ఉపసర్పంచ్ కర్రి జంబయ్యరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఏడిదలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు పర్వతీన వీర్రాజు ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో ఎన్‌టీఆర్ వర్ధంతిని పలువురు టీడీపీ నాయకులు జరిపారు.

రాయవరం: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు దివంగత ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి(కూర్మాపురం అబ్బు) అన్నారు. శనివారం మండలంలోని కూర్మాపురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. మండలంలోని 12 గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, రామచంద్రపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ కర్రి వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు ఉండవిల్లి రాంబాబు, ఎంపీటీసీలు వైట్ల సతీష్, ఉండవిల్లి సుబ్బారాయుడు, రిమ్మలపూడి వేణుగోపాలదొర, దేవు వెంకట్రాజు, చుండ్రు వీర్రాజు చౌదరి, మాజీ సర్పంచ్‌లు నూనె ఏసుబాబు, ఎం.రాజ్‌కుమార్, మేడపాటి రవీంద్రారెడ్డి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని ఆయా ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. పేరవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముళ్ళపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణరావు తదితర పార్టీ శ్రేణులు పూలమాలలు వేశారు. ఆత్రేయపురంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, అంకంపాలెంలో ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్లలో సర్పంచ్ కె.జగన్నాథం తదితర గ్రామాల్లో పార్టీ ముఖ్యనేతలు ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొత్తపేట: సామాన్యులు సైతం రాజకీయాలలో రాణించడానికి అన్న ఎన్టీఆర్ చలువేనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపేట పాతబస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి ప్రారంభించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణరెడ్డి, చిలువూరి సతీష్‌రాజు, కరుటూరి నరసింహారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గుత్తుల పట్టాభిరామారావు, వెంకట్రాజు, బూసి జయలక్ష్మి, కూటమి నేతలు పాల్గొన్నారు.


మండపేటలో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, పార్టీశ్రేణులు

కపిలేశ్వరపురం: దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలన్నారు. మండలంలోని కపిలేశ్వరపురం, అంగర, వెదురుమూడి, వల్లూరు, మాచర, కేదార్లంక తదితర గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావులపాలెం: దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పార్టీ నాయకులు, అభిమానులు నిర్వహించారు. గోపాలపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, పార్టీ నాయకులు ఎం.గురవయ్యానాయుడు, గ్రామ అధ్యక్షుడు అధికారి నాగేశ్వరరావు, కూటమి శ్రేణులు నివాళులర్పించారు. రావులపాడు, లక్ష్మీపోలవరం, రావులపాలెం, పొడగట్లపల్లి, దేవరపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు నివాళులర్పించారు.

విజయదుర్గా దేవికి నక్షత్ర హారతులు

రాయవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): గాడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా పీఠంలో విజయదుర్గా అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ జరిపి అర్చనలు జరిపారు. అనంతరం నక్షత్ర హారతులతో పాటు వివిధ రకాల హారతులు నీరాజన మంత్ర పుష్పాలు, మహానివేదన జరిపారు. విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీబాపిరాజు, విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకట కామేశ్వరి దంపతులు, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, గూడూరుకు చెందిన ఆధ్యాత్మికవేత్త కోట సునిల్ కుమార్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే వేగుళ్ల

కపిలేశ్వరపురం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం కపిలేశ్వరపురంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వేగుళ్ళ, సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపీడీవో కె.రత్నకుమారి, తహశీల్దార్ చిన్నారావు తదితరులతో ఆయన ర్యాలీలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. అంగరలో సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, కార్యదర్శి మోహన్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ల హర్షం

మండపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వాలు కోటిదాటడంపై ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీకి బలం కార్యకర్తలేనన్నారు. టీడీపీలో సభ్యత్వం తీసుకున్న వారిని ఆయన అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత: మండపేట నియోజకవర్గంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారి వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి 10 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి పది మందికి రూ. 7,94,627 విడుదలైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఎమ్మెల్యే వేగుళ్లను బాధితులు అభినందించారు. కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, మేడపాటి రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఖైదీలతో మాట్లాడుతున్న అధికారులు

సబ్‌జైలు ఆకస్మిక తనిఖీ

కొత్తపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కొత్తపేట సబ్‌జైలును శనివారం సీనియర్ జడ్జి పి.రమణారెడ్డి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ మంచి పౌరులుగా మెలగాలని సూచించారు. అనంతరం వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, డీఎస్పీ గోవిందరావు, డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావు దొర, ఇరిగేషన్ ఏఈ నరేష్‌కుమార్, డీఈవో షలీంబాషా, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఎం.హేమలత, ఇండస్ట్రియల్ అధికారి పీఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలమ్మ జాతర

రాయవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాయవరం గ్రామస్తుల ఆరాధ్యదైవం పోలమ్మ జాతరను నేటి నుంచి 21 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తీర్థం సందర్భంగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖతో పాటు, జిల్లా నలుమూలల నుంచి భక్తులు వస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం వద్ద నుంచి పోలీస్ స్టేషన్ వరకు విద్యుద్దీపాలతో అలంకరించారు. రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

సంప్రదాయబద్ధంగా జరపాలి: పోలమ్మ అమ్మవారి జాతరను సంప్రదాయ బద్ధంగా జరపాలని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు సూచించారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులతో రాయవరం వీఎస్ఎం కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో సీఐ మాట్లాడారు. రాయవరం ఎస్ఐ డి.సురేష్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

రాయవరం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పసలపూడి గ్రామంలో శనివారం త్యాగరాజస్వామి ఆరాదన ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా త్యాగరాజస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. ఉదయం గ్రామోత్సవం జరిపారు. జ్యోతి ప్రజ్వలన, పూజలు నిర్వహించిన అనంతరం శ్రీకాకుళం జిల్లాకు చెందిన నాదస్వర విద్వాంసుడు కె.గణేష్, వైజాగ్‌కు చెందిన నాదస్వర విద్వాంసుడు టి.సంతోష్, చిన్నజీయర్ స్వామి ఆస్థాన విద్వాంసుడు ఎన్.సురేష్ వాడపల్లి దేవస్థానం డోలు విద్వాంసుడు రామవరపు సుధాకర్, తిరుపతికి చెందిన డోలు విద్వాంసుడు యువకిషోర్, యన్.శ్రీను చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ విడుదలపై హర్షం

కొత్తపేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంటుకు రూ.11,440 కోట్లు రివైవల్ ప్యాకేజీ ప్రకటించడంపై బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంపతి కనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్‌నారాయణ, కోటిపల్లి దామోదర్, పాలాటి మాధవస్వామి, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, గోలకోటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.